అర్ధరాత్రి జగమంతా నిద్రాదేవి ఒడిలో ప్రశాంతంగా శయనించింది. ఎలాంటి చడీ చప్పుడూ వినిపించటంలేదు. అలాంటి సమయంలో గవర్నమెంటు హాస్పిటల్లో ఓ జీవి చావు బతుకుల మధ్యన కొట్టుమిటాడుతోంది. డాక్టరు తన శాయశక్తులా ప్రయత్నించి ఆ జీవిని బ్రతికించాలని తంటాలుపడుతున్నాడు.




ఆ జీవి తాలూకు ఒకే ఒక మనిషి శారదమ్మ. ఆమె ఆపరేషన్ థియేటర్ ముందు బెంచీ మీద కూర్చుంది. ఆమె మనసు మనసులో లేదు. ఎలాంటి వార్త వినవలసి వస్తుందో నని భయం. ఎలాగైనా ఆ జీవిని బ్రతికించమని మనసులో భగవంతుడ్ని వేడుకుంటోంది.

ఆ జీవి ఓ స్త్రీ. పేరు తులసి. నవ యవ్వనవతి. శారదమ్మకు, తులసికీ సంబంధం ఏమిటంటే, ఏమీ లేదు. మూడు నెలలనుంచి శారదమ్మ ఇంట్లో తులసి అద్దెకుంటోంది. శారదమ్మకు నలుగురు సంతానం నలుగురూ పెళ్ళిళ్ళై ఉద్యోగ రీత్యా దూరప్రాంతాన వుంటున్నారు. ఆమె భర్త బిజినెస్ పనులతో క్షణం తీరకుండా వుంటాడు. శారదమ్మకు తోడనేవారు లేక తమ యింట్లో ఓ గదిని పెళ్ళయిన కొత్త జంటకు అద్దెకిచ్చింది.

**ప్రేమించిన వాడితో లేచిపోవడం, అతను మోసగించి వెళ్ళిపోతే ఆ స్త్రీ అధోగతిపాలవడం పాతకథే. ఆ పాత కథలో నుంచీ కొత్త జీవితం ఎలా ప్రారంభమయింది ?**

తులసి వచ్చినప్పటి నుంచి ఆవిడకు చక్కటి కాలక్షేపం జరుగుతోంది. తులసి భర్త చంద్రం బి. ఏ. వరకు చదివాడు. మంచి అందగాడు. చిలకా, గోరింకల్లా వున్న ఆ జంటను చూస్తే శారదమ్మకు కూడ ముచ్చటగా వుండేది.

అదేమిటో వున్నట్టుండి ఇలా ఉపద్రవం ముంచుకొచ్చింది. ఆ రోజంతా తులసి బయట కనిపించలేదు. ఒకటి, రెండుసార్లు శారదమ్మ పిలవాలనుకుని కూడా చంద్రం వున్నాడేమోలే పిలవడం దేనికి అని వూరుకుంది. కాని సాయంత్రం

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

సృష్టిలో తియ్యనిది, చల్లనిది
స్నేహం ఒక్కటే!
భారతదేశంలోనే తొలిసారిగా దేశ, విదేశీయుల ఫోటోలతో, రచనలతో, కలం స్నేహితుల పూర్తి వివరాలతో అపూర్వంగా అందంగా తీర్చిదిద్దబడుతున్న మా ప్రథమ సంచిక "స్నేహప్రియ"కై యువతీయువకులు, ఉత్సాహంవున్నవారు ఎవరైనా సరే. తమ ఫోటో వివరాలతో 50 పైసల స్టాంపు జతపరచి పంపండి. నవంబరు 20వ తేదీలోగా ఈ క్రింది అడ్రసుకు పంపగోర్తాం.
దేవరపల్లి కనకారావు,
'స్నేహప్రియ'
A. అప్పనవారివీధి, వించిపేట, విజయవాడ-1

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలనైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి. Address
GAUTAM CHIKITSALAYA (S-DD
(P.O.) KATRI SARAI (GAYA)

అయినా గదిలోనుంచి ఎలాంటి చప్పుడూ వినిపించకపోయేసరికి వుండబట్టలేక తనే లోపలికెళ్ళింది. తులసి పడుకుని వుంది. బాగా ఏడ్చిందేమో ముఖమంతా కన్నీటి చారికలతో ఉబ్బి ఉంది. "తులసి, తులసీ" అని తట్టి లేపింది. ఆమెలో ఎటువంటి చలనమూ కనిపించలేదు. ఒళ్ళంతా చల్లగా తగిలింది. అనుమానమనిపించి నాడిపట్టి చూసింది. చాలా బలహీనంగా కొట్టుకుంటోంది. వెంటనే రిక్షా పిలిచి హాస్పిటల్‌కు తీసుకెళ్ళింది. డాక్టరు పరీక్షించి నిద్రమాత్రలు మింగిందన్నాడు. వెంటనే భర్త రామనాథానికి కబురు చేసింది. రామనాథం వచ్చి ఎంత డబ్బు ఖర్చయినాసరే అమ్మాయిని బ్రతికించండని డాక్టరును బ్రతిమాలాడు.

డాక్టరు "ప్రస్తుతం ఏమీ చెప్పలేను. కేసు చాలా సీరియస్‌గా వుంది" అన్నాడు. చంద్రం కొరకు చూస్తే అతనెక్కడా కనిపించలేదు. అతన్ని వెదికేందుకు రామనాథం వెళ్ళాడు. శారదమ్మ ఒక్కతే తులసిని కనిపెట్టుకుని వుంది. తెల్లవారుఝాము నాలుగింటికి డాక్టరు "ఫరవాలేదు ఆమె బ్రతుకుతుంది" అని చెప్పాడు.

సూర్యోదయ సమయాన తులసికి తెలివి వచ్చింది. తన ముఖంలోకి ఆతృతగా చూస్తున్న శారదమ్మను గుర్తుపట్టింది. లీలగా ఏదో జ్ఞాపకం వస్తోంది.

అయిదుగురు సంతానంవున్న ఇంట్లో తొలుచూలు ఆడపిల్ల తులసి. పక్కింటి అబ్బాయి చంద్రం- ఇద్దరూ ప్రేమించుకున్నారు. కాని వారు ప్రేమించుకున్నట్టు ఎవరికీ తెలియదు. చంద్రం బి. ఎ చదివి నిరుద్యోగిగా వున్నాడు.

తులసి చిన్నప్పుడు "దేవదాసు" సినిమా చూసింది. అందులో దేవదాసు పార్వతిని లేచిపోదాం రమ్మంటాడు. పార్వతి ధైర్యంలేక అతనితో వెళ్ళక ముసలివాడ్ని కట్టుకుంటుంది. తులసి ఎప్పుడూ దాని గురించే ఆలోచించేది. పార్వతి ధైర్యం చేసి దేవదాసుతో లేచిపోయి పెళ్ళిచేసుకుని వుంటే ఎంత బాగుండేది? అనుకునేది.

అందుకే తండ్రి పెళ్ళిచూపులు ఏర్పాటు చేస్తుంటే చంద్రాన్ని తప్పించి మరొకర్ని పెళ్ళిచేసుకోలేక అతన్ని లేచిపోదాం రమ్మంది. అతనికి తులసి అంటే ఇష్టమేకాని లేచిపోవడమంటే ధైర్యం చాల్లేదు. దానికి కారణం తను నిరుద్యోగి కావటం. పెద్దలమీద ఆధారపడి వుండటం వలన.

తులసి మరిమరి బలవంతం చెయ్యటంతో సరేనని వొప్పుకున్నాడు. తామిద్దరూ లేచిపోయినట్లు యెవరికీ ఎవిధమైన అనుమానం రాకుండా వుండాలని నాలుగు రోజులు ముందుగానే ఏదో వుద్యోగానికి యింటర్వ్యూ వచ్చిందని తండ్రినడిగి డబ్బు తీసుకుని తులసికి యేవిధంగా యెక్కడికి రావాలో చెప్పి వెళ్ళిపోయాడు.

అనుకున్న ప్రకారం తులసి నాలుగో రోజు రాత్రి తన బట్టలూ, నగలూ, కొంత డబ్బు తీసుకుని యిల్లు విడిచి చంద్రాన్ని కలుసుకుంది.

శారదమ్మ యింట్లో గది అద్దెకు తీసుకున్నారు. చంద్రం వుద్యోగం కోసం చాలా ప్రయత్నించాడు. కాని ఎక్కడా దొరకలేదు. మూడు నెలలు గడిచేసరికి దగ్గరున్న డబ్బు అయిపోవచ్చింది.

తులసికి చాలా ఆందోళనగా వుంది. తమకేదైనా జీవనోపాధికి పని దొరికేలా చూడమని భగవంతుడ్ని వేడుకోసాగింది. ఇదిలా వుండగా ఆమెకు వాంతులవటం మొదలైంది. ఆ విషయం చంద్రానికి చెప్పింది. అతను విని ముభావంగా వుండిపోయాడు. అతని వాలకం చూసి తులసి భయపడింది. ఏం చెయ్యటానికీ పాలుపోలేదు.

చంద్రానికి ఆ వార్త ఏమంత సంతోషాన్ని కలిగించలేదు. తమకే తావూ, టికానా లేనప్పుడు మూడవప్రాణి తమ మధ్యకు రావడం సుతరామూ ఇష్టంలేకపోయింది. ఆలోచిస్తున్నకొద్దీ తులసిని ఎలాగైనా వదిలించుకోవటమే మంచిదనిపిస్తోంది. తులసిని తను లేవదీసుకొచ్చినట్టు ఎవరికీ తెలియదు కనుక తులసికి తను కనిపించకుండా వెళ్ళిపోతే చూసి, చూసి విసుగొచ్చి ఇంటికి వెళ్ళిపోతుంది. వాళ్ళవాళ్ళు ఏదో ఒక ఉపాయంతో ఆమెకు పెళ్ళి చేస్తారు.

అవును అంతే. అలాగే చెయ్యాలి. దగ్గరున్న డబ్బు లెక్కచూసుకున్నాడు. వందపైన కొద్దిగా చిల్లర వుంది. ఓ యాభై సూట్‌కేస్‌లో వుంచి మిగిలింది జేబులో వేసుకుని వెళ్ళిపోయాడు.

ఆ రోజు రాత్రి చంద్రం ఎంత పొద్దుపోయినా రాకపోయేసరికి తులసికి అనుమానం కలిగింది. ఆ మర్నాడంతాకూడా ఎదురు చూస్తూనేవుంది. కాని అతని జాడ కనిపించలేదు. చెప్పాపెట్టకుండా ఎక్కడికెళ్ళాడు? ఎందుకు వెళ్ళాడు? గర్భిణి అని చెప్పగానే ఎందుకలా మారిపోయాడు? ఇంతదాకా తెచ్చి తనను మోసంచేసిపోతాడా! అలా మోసంచేస్తే తన గతేం

తాను ? మనసా, వాచా అతన్నే కోరుకుని తన సర్వస్వం అతనికే అర్పించింది.

అలాంటి తనను నిలువునా మోసంచేసి దిక్కూ మొక్కూలేని అనాధగా వది లెయ్యడం అతనికి న్యాయమేనా? ఇప్పుడేం చెయ్యాలి తను? ఏదారీ కనిపించదేం? ఇంటికెలా వెళ్ళడం? వెళ్ళినా అమ్మా, నాన్న వూరుకోరు. ఏ దా రే పో యే దానయ్యకో ఇచ్చి కట్టబెడతారు. అలా తను వారొకరికి భార్య కాగలదా? ఆ బ్రతుకు బ్రతకగలదా?

ఊహూ. తను బ్రతకలేదు.

ఇన్నాళ్ళు పార్వతి దేవదాసు వెంట ఎందుకు వెళ్ళలేదు? వెళ్ళే ఎంత బాగుం డేది? అని ఆలోచించింది. ఒకవేళ పార్వతి వస్తే దేవదాసుకూడా ఇలాగే మోసంచేసేవాడేమో? ఎందుకు చెయ్యడు? అందుకే పార్వతి తెలివిగలది గనుక అతనితో వెళ్ళకుండా ముసలిమొగుడైనా అతని నీడలోనే వుండిపోయింది.

తను పిచ్చిదిక నుక ఇలా మోస పోయింది. ఏం చెయ్యాలిప్పుడు? ఇంకా చెయ్యటానికేముంది? తనకు చావు తప్పించి మరో శరణ్యమనేది లేదు. అను కుని నిద్రమాత్రలు మింగింది.

*   *   *   *

మరిదేమిటి? ఇలా వుందేమిటి? తను చావలేదా?

"తులసీ ఎలావుందమ్మా నీ ఒంట్లో" ఆత్రుతగా ముఖంమీదికి వంగి అడుగు తోంది శారదమ్మ.


ఆవిడలా ప్రేమతో అడిగేసరికి తుల సికి దుఃఖంపొంగిపొరలింది "ఎందుకమ్మా ఈ నిర్భాగ్యురాల్ని యింకా బతికిం చారు" అంటూ బావురుమంది.

"ఛ. వూరుకోమ్మా. ఎందుకలా బాధ పడతావ్? నీతో యెంతో సన్నిహితంగా వుంటున్నానే. నీ మనసులోని బాధేమిటో నాతో చెప్పకుండా యెందుకిలాంటి పిచ్చి పనికి పాల్పడ్డావ్?" చిన్నగా మందలిం చింది శారదమ్మ.

జరిగిన సంగతంతా ఆవిడకు వివరించి, "యిప్పుడు చెప్పండమ్మా నాకు చావు తప్పించి మరో దారనేది వుందంటారా" అంది తులసి ఏడుస్తూ.

"సరే, అయిందేదో అయిపోయింది. ఇంక ఏడవకు. నీ ఆరోగ్యం పాడౌతుంది." అని వోదార్చి ధైర్యం చెప్పింది శారదమ్మ.

నాలుగో రోజున తులసిని డిశ్చార్జ్ చేశారు. రామనాథం ఎలాగైతేనేం వూరంతా



తిరిగి, తిరిగి చంద్రాన్ని పట్టుకుని లాక్కొచ్చాడు.

ఇల్లు వదిలి వెళ్ళిన చంద్రం తులసి తన కోసం చూసి చూసి విసిగి ఇంటికి తిరిగి వెళ్ళిపోయుందని భావించి ఆమె వెళ్ళింది. లేనిదీ తెలుసుకునేందుకు బస్టాండుకు కొది దూరంలోవున్న హోటల్ బెంచీమీద కూర్చుని చూసున్నాడు.

ఇంతలో ఇంటాయన హఠాత్తుగా వెనక నుంచి వచ్చి "అమ్మాయి చావు బ్రతుకుల్లో వుంటే ఏంటోయ్ చంద్రం ఇక్కడున్నావ్" అనేసరికి ఒక్కసారి పులిక్కిపడి ఆశ్చర్యంలో మునిగి తేలుతూ అంతసుడె ఆయనవెంట నడిచాడు. తులసి ఇలా ఆత్మహత్యకు తలపడుతుందని వూహించనైనా వూహించలేదు.

ఆమెను చూస్తూనే అతని మనసు విల విల్లాడిపోయింది. ఎందుకిలా ఆమెను మోసం చెయ్యాలనుకున్నాడు? ఆమె మీద ప్రేమలేకనా? కాదు కాదు ఆమె అంటే


# కావలెను

**1. AGRICULTURE   2. DRAWING**

పై కోర్సులలో శిక్షణ పొంది 1) Sub Asst 2) V.E.O. 3) Field Asst 4) V. D. O. 5) Field Asst 6) Garden Supervisor 7) Tech Asst 8) Craft Teacher 9) TRACER 10) Drawing Masterగా రు 540 నుండి 680 వరకు జీతము పొందుటకు స్త్రీ పురుషులు అర్హులు. విద్యార్హత : 7th Passed to Degree. ప్రతివారికి రు. 150 స్టయిఫండ్. ఉచిత భోజన వసతి యివ్వబడును. పై రెండు కోర్సులకు తెలుగులో పోస్టల్ కోచింగ్ కూడ కలదు. పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారమును రు. 3-00 M.O. చేసి పొందవచ్చును.

Principal, **Sri Balaji Technical Institute** (Govt Regd)
MIRYAL GUDA, Nalgonda Dist.




# ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి.   **ఫోన్ : 396126**

**SUPREME CORPORATION (BANKERS)**
**F-15 ",EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.**

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.




తనకు ప్రాణమే. కాని, కాని తనకు పోషించేపాటి శక్తిలేక. తను నిజంగా పిరికివాడు. కనుకనే ఈ అనర్థం జరిగింది. ఈ విధంగా వంచించినందుకు తులసి తనను క్షమిస్తుందా? క్షమించమని అడగాలి. కాని ఎలా? నోరు పెగిలిరావడంలేదు. కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి తులసి అతనివంక చూసింది. అప్రయత్నంగా ఆమె కళ్ళు నిండుగా నీరు నిండింది.

అది చూసిన శారదమ్మ "జరిగినదంతా మన మంచికేనని సంతోషించాలి కాని, అలా బాధపడకూడదు" అంటూ ధైర్యం చెప్పింది

ఆ తరువాత శారదమ్మ జరిగిన సంగతంతా రామనాథానికి వివరించింది. అంతా విని ఆయన "అయ్యో అలాగా? ఎంత పని జరిగింది? అతనికి ఉద్యోగం లేదని బాధపడవలసిన పని లేదు మన ఇన్‌కం టాక్స్ లెక్కలు చూసి పెట్టమను. నెలకింతని మనమే ఇద్దాము. నిదానం మీద మరి కొంత మంది లెక్కలు కూడా అప్పజెపుతాను" అన్నాడు.

శారదమ్మ చెప్పగానే చంద్రం ఆనందంగా ఒప్పుకున్నాడు ఆ రోజే పనిలో చేరాడు రామనాథం షాపులోవున్న పదిమంది వర్కర్స్‌ని పిలిచి వారి సమక్షంలో తులసి. చంద్రంలకు పెళ్ళి జరిపించి విందు భోజనం పెట్టాడు.

అలా చంద్రం, తులసి శాస్త్రోక్తంగా భార్యా. భర్తలయ్యారు. ఆ రాత్రి శారదమ్మ తులసిని అందంగా అలంకరించి గదిలోకి పంపుతుంటే తులసి ఆమె పాదాల మీద వాలిపోయి— "అమ్మా! లేచిపోయిన వాళ్ళంటే కుక్కకంటె హీనంగా అసహ్యించుకుంటారే— అలాంటి నన్ను మీ కడుపున పుట్టిన బిడ్డకన్నా మిన్నగా ఆదరించి ఇంతటి బరువు బాధ్యతలను మీద వేసుకుని నన్నో ఇంటిదాన్ని చేశారంటే నిజంగా మీరు మనిషి కాదమ్మా దేవత. మీలాంటి దేవతలు నూటికి కోటికొక్కరుంటారు.

కొడిగట్టే క్షణంలో ఆరిపోబోయే దీపాన్ని వత్తి సరిచేసి చమురు పోసి ప్రకాశించేలా చేశారు. మీ రుణం ఈ జన్మకు ఎలా తీర్చుకోనమ్మా- ఈ కన్నీటితో మీ పాదాలను కడగటం తప్పించి" అంటూ దీనంగా ఆగింది.

శారదమ్మ ఆప్యాయంగా తులసిని లేవనెత్తి అక్కున చేర్చుకుని "సాటి మనిషిగా నా కర్తవ్యాన్ని నేను నెరవేర్చాను అంతే కాని, ఇందులో నువ్వు రుణం తీర్చుకునే పాటి గొప్పతనం యేమీలేదు" అంది

అది విన్న తులసి ఆశ్చర్యంతో "ఏమిటమ్మా మీరనేది? ఇది మీ కర్తవ్యమా? ఇందులో నేను రుణపడటం అనేది లేదంటున్నారా? అనకండమ్మా. అలా అనకండి. ఏడు, ఏడు పధ్నాలుగు జన్మల వరకూ తీర్చుకుందామన్నా తీరనిదమ్మా మీ రుణం" అంది తులసి.

"తులసీ నువ్వంతగా పొగిడేపాటి గొప్ప దాన్ని కాదులే నేనో సంగతి చెప్తాను విను. పాతిక సంవత్సరాల క్రితం నేనూ నీలాగే ప్రేమించినవాడితో లేచిపోయి వచ్చాను. ఆరునెలలు గడిచేసరికి నాకు గర్భిణి వచ్చింది అంతటితో నామీద మొఖం మొత్తి అతను పరారీ అయినాడు.

నాకేం చెయ్యాలో తెలియలేదు. చావు తప్పించి మరో శరణ్యం కనిపించలేదు. బీచ్‌లో కెళ్ళి కూర్చున్నాను. జనం వెళ్ళిపోయాక సముద్రంలోకి దిగాను. సొంతం మునిగిపోతున్న సమయాన ఓ వృద్ధుడు వచ్చి ఒడుకు లాక్కొచ్చాడు.

చావడానికి కారణమేమిటని అడిగాడు. చెప్పిన తరువాత ఎలాగైనా అతన్ని వెదికి తెచ్చి నీ కాపురం కుదుటపరుస్తాను. నన్ను నీ తండ్రిగా భావించి నాతో రమ్మన్నాడు. చేసేదిలేక సరేనన్నాను.

అన్నట్టుగానే అతన్ని వెదికితెచ్చి పదిమందిలో మా ఇద్దరికీ పెళ్ళి చేసి. తన వ్యాపారంలో పని ఇప్పించి పావలా వాటాకూడా ఇప్పించాడు.

అలా వ్యాపారంలో లాభాలు గడించుతూ ఈ మేడలూ, మిద్దెలూ ఏర్పరచుకున్నాం. ఆ మహనీయుని దయవల్లనే ఈనాడిలా బిడ్డా, పాపలతో సుఖంగా బ్రతకగలుగుతున్నాం చనిపోయే వరకూ తన బిడ్డలా చూసుకున్నాడు.

ఆయన ఆఖరి క్షణాలో వుండగా బాబుగారూ నాకు పునర్జన్మను ప్రసాదించి ఇంతటి మహోపకారాన్ని చేశారు కదా? మీ రుణం ఎలా తీర్చుకోను' అని బావురుమన్నాను.

ఆయన వాత్సల్యంతో నన్ను దగ్గరకు తీసుకుని "నేను చేసినదానికి నువ్వు రుణం తీర్చుకోవాలనుకుంటున్నావుకదా? నీ జీవితంలో ఎప్పటికైనా అలాంటి నికృష్టపు పరిస్థితిలోవున్న స్త్రీ ఎదురైతే నిస్సంకోచంగా ఆమెకు నీ సహాయాన్ని అందిస్తే నా రుణం తీర్చినదానివౌతావు" అన్నారు.

సరిగా అలాంటి పరిస్థితిలోనే నువ్వు తారసపడ్డావు. అందుకే మా ఇరువురమూ కూడా మా శక్తి వంచన మేరకు మీకు సహాయపడి మీ కాపురాన్ని నిలబెట్టాం. దానికి నువ్వు రుణ పడటం అనేది వుంటే ఈ లోకంలో ప్రేమ అనేది వున్నంత వరకూ ప్రేమించిన స్త్రీలు పురుషుడి వలన మోసగింప బడుతూనే వుంటారు. అలాంటి వారిలో కేవలం ఒక్కరికైనా నీ సహాయాన్ని అందివ్వగలిగిననాడు నా రుణం కూడా తీర్చుకున్న దానివౌతావు" అంది శారదమ్మ.

తులసి "అలాగేనమ్మా నాకలాంటి అవకాశం వస్తే తప్పకుండా సహాయపడతా" నంటూ వంగి ఆమె పాదాలకు నమస్కరించి అతని గదిలోకి, కొత్త జీవితంలోకి అడుగు పెట్టింది. ★